JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

సెప్టెంబర్ 2023



## ధైర్యము కలిగియుండుము

నీ యొక్క ఆత్మీయ జీవితమును మరల అలంకరించుదును, అందముగాచేయుదును





# ప్రధాన ద్వారము

1945వ సంవత్సరము ప్రపంచ యుద్ధములో తమదైనటువంటివన్నింటిని కోల్పోయి దేశమంతా పాడైపోయిన దేశమే జపాన్. కాని 60 సంవత్సరములు కఠోర శ్రమ చేసి అన్ని రంగాలలోను అభివృద్ధిపొంది ధైర్యము తెచ్చుకొని అడుగడుగునా తమయొక్క ఆర్థికరంగమును అభివృద్ధిచేసుకొని, ఆవిష్కరణలను పెంపొందించి, మంచి సాధనలను సాధించి, అద్భుతమైన దేశముగా వర్ధిల్లుచున్నది జపాన్. టోక్యో మాత్రమే అత్యంత ఖరీదైన నగరము (Most Expensive City). జపాన్ ప్రజలయొద్ద ఆర్థిక వ్యవస్థను రెండంతలుగా చేస్తే వర్తకమును హెచ్చించవచ్చును అని ఊహించి కఠినముగా శ్రమించి 10 సంవత్సరాలలో, జపాన్ ప్రజల ఆర్థిక వ్యవస్థను రెండంతలుగా హెచ్చించి మార్గమును సిద్ధపరచుకున్నారు. Education, Military, & Economic అని అన్ని రంగాలలోను చాలా చక్కగా రానిస్తూ, నేడు ఒక Super Power Countryగా వెలుగుతున్నారు. దేశము మొత్తము నశించినా కాని, ధృఢముగా లేచి కట్టుటకు ప్రారంభించారు. ఈ రోజు ఒక అభివృద్ధిచెందిన దేశముగా జపాన్ వర్ధిల్లుచున్నది.

ఇదే విధంగా మన ఆత్మీయ జీవితములోను ఒక లోటు, ఒక ఓటమి, ఒక తడబాటు, ఒక జారుట ఏర్పడి అస్తవ్యస్తమయి ఉండవచ్చును. కాని నీవు లేచి, నీవు ధృఢపడి, నేను నిన్ను స్వస్థపరచి, బలపరచి, నిలువబెట్టి, ధృఢపరచెదను అని ప్రభువుచెప్పుచున్నారు. శత్రువు మనమీద ఉండే అభిషేకమును ఆహ్వానమును ఎరిగి మనలను తాకిడికి గురిచేయుచున్నాడు. మనము గోపురమువలె పైన లేచెదము అని ప్రతిసారి జారునట్లు చేయుచున్నాడు.

## కాని క్రిందపడిన నీవు బలముతెచ్చుకొనుము!



కారణము నీవు మరల లేచెదవు! దేవునికొరకు ధృఢత్వముగా కార్యమును చేసెదవు! ఆ రోజు జెరుబ్బాబేలు, బలపరచిన దేవుడు, ఈ రోజు నిన్ను చూచి; బలపడుము! ప్రభువుయొక్క పనిని జరిగించండి! అని చెప్పుచున్నారు. నీ యొక్క దేవునికి ముందుగా నీవు చేసిన పరిచర్య కన్నా, ఇక మీదట చేయబోవు పరిచర్య మహిమకరముగా ఉండును. యవ్వనస్థుడా! లెమ్ము, దేవునియొక్క పనిని నూతన బలముతోను చేయుటకు, ఆయన నిన్ను ధృఢపరచియున్నారు!

క్రీస్తు పరిచర్యలో
అవినాష్





# 50 పైసలతో ప్రారంభము!

యవ్వన సాధకులకు నాయొక్క ప్రియమైన శుభములు. చాలా పోరాటాలు కలిగినదే మన జీవితము. పోరాటములు లేకుండా జీవితములు లేదు. మన జీవితములో వచ్చు ఒక్కొక్క పోరాటములు మనకు ఏదో ఒక పాఠమును నేర్పిస్తూనే ఉంటుంది. ఆ యొక్క ప్రతి పాఠము మనలను సాధించుటకు ప్రేరేపించుచున్నవి. చాలా పోరాటములను చూసి అది నేర్పించిన పాఠమును నేర్చుకొని విజయమును పొందుకొనుటకు సాధకుల జీవిత పాఠము మీకొరకు.

పెట్రిషియా థామస్ యొక్క జీవితము చిన్న ప్రాయములో చాలా సంతోషకరముగా ఉండేది. తనయొక 17వ సంవత్సరములో నారాయణన్ అనే వ్యక్తిని వివాహము చేసుకొన్నారు. ప్రారంభములో సంతోషముగా ప్రారంభించబడిన వివాహ జీవితము కొద్ది సంవత్సరములలోనే చాలా మోసకరముగా మారినది. భర్త మత్తుకు బానిసయ్యారు అనే విషయము తెలిసి చాలా మానసిక క్షోబను అనుభవించారు. దీనిద్వారా కుటుంబమును గడుపుటకు సరిపడిన ఆదాయములేదు, ఆదరణ లేదు, చదువు లేదు, ఏ ఒక్క పనికూడా తెలియదు. ఇటువంటి పరిస్థితిలో ఏమి చేసేది అని భయపడి నిలబడినప్పుడు, ఇంటిలోనే పచ్చడి, జామ్ తయారుచేసి అమ్ముటకు ప్రారంభించారు. వ్యాపారము అభివృద్ధి చెంది ఎదిగినది. దీనివల్ల 1982 వ సంవత్సరము మెరీనాలో చిన్నదిగా ఒక తోపుడు బండిని ప్రారంభించి టీ, కాపి, బజ్జీ, బోండా, సమోసా వంటివాటిని చేసి అమ్ముటకు ప్రారంభించారు. ప్రారంభములో సరిగ్గా వ్యాపారము జరుగలేదు. కేవలం 50 పైసలు మాత్రము లాభము దొరికినది. దీని ద్వారా సోలిపోని పెట్రిషియా ఇంకా కఠినముగా శ్రమించుటకు ప్రారంభించారు.

పెట్రిషియా కఠిన శ్రమద్వారా తోపుడు బండి అంగడి కొన్ని సంస్థలలో క్యాంటీన్లుగా మారినది. అడుగడున అభివృద్ధి చెందుటకు ప్రారంభించారు. ఇలా పెట్రిషియా యొక్క జీవితము సంతోషకరముగా గడుస్తున్నప్పుడు, అనుకోనివిధంగా ఈమె యొక్క కుమార్తె మరియు భర్త విపత్తులో ప్రాణాలు కోల్పోయారు. దీని ద్వారా వారి మనస్సు విరిగి పోయింది. కొంత కాలము విశ్రాంతి తరువాత తనను ప్రేరేపించుకొని ముందులాగ రంగంలో దిగారు. తనయొక్క కుమార్తె విపత్తులో చిక్కుకున్నప్పుడు ఆంబులెన్స్ సహాయం దొరకనందువల్ల, మరణించింది అందువల్ల, ఆ ప్రాంతములో ఆంబులెన్స్ సేవను ప్రారంభించారు. తన కుమార్తె జ్ఞాపకార్తముగా "సందీపా రెస్టారెంట్" అనేటువంటి భోజనశాల ప్రారంభించారు. ప్రస్తుతం రెస్టారెంట్లో 200కు పైబడిన వ్యక్తులు పనిచేయుచు వచ్చుచున్నారు. కేవలం 50 పైసలు లాబముతో ప్రారంభించన ఈమెయొక్క వ్యాపారము ఈ రోజు ఒక రోజుకి 2 లక్షలుపైగా ఆదాయమును ఆర్జించుచున్నది. 2010వ సంవత్సరము ప్రముఖ పారిశ్రామికవేత్త బిరుదును భారతీయ వర్తక కార్మిక సంస్థ (FICCI) అందించింది.

దీనిని చదివే స్నేహితుల్లారా! పెట్రీషియా జీవితము ముళ్ళతో నిండిన బాటగానే ఉండినది. కాని ఆ బాటలో పోరాడి విజయమర్గముగా మార్చుకున్నారు. మీ జీవితములో గల పోరాటములను సవాళుగా తీసుకొని పోరాడి విజయమును చూడండి. జీవితము జీవించుటకే!!!



# 2 Phone Friends



సహో · అభిశాంత్

**శ్రీలంక దేశములో యేసుని ఎరిగిన కుటుంబములో యేసు జన్మించి యుండవచ్చును యేసుకి ఆయనకు ఎటువంటి ఐక్యత లేకుండా, సినిమాలు చూడటములో బానిసగాయుండిన అభిశాంత్ అనే యవ్వనస్థుడిని దేవుడు విడిపించి, ఈ రోజు శ్రీలంకా దేశములో ఉజ్జీవముకొరకు భారముతో ప్రార్థించే ప్రార్థన వీరుడిగా మార్చియున్నారు. ఆయనతో సంభాషణను ఇదిగో.**

**మీ కుటుంబమును గురించి చెప్పండి?**

నా యొక్క పేరు అభిశాంత్. నేను శ్రీలంక దేశములో పుట్టి, అక్కడనే చదివి, కుటుంబముగా జీవించుచున్నాము. నా యొక్క తండ్రిగారు వ్యాపారము చేయుచున్నారు. అమ్మ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేయుచున్నారు. నాకు ఒక అన్నగారు Engineerring Final Year చదువుచున్నారు. నా యొక్క తమ్ముడు Board Exam వ్రాసియున్నాడు. నేను Software Engineering Final Year చదువుచున్నాను. నా తల్లిగారు క్రైస్తవురాలిగా ఉండినందువలన వారు మమ్ములను ఆలయమునకు తీసుకొనివెళ్ళేవారు. కాబట్టి మేమందరము ఆలయమునకు కలిసి వెళ్ళేవారము. మా యొక్క కుటుంబము రక్షింపబడవలెనని ప్రతిరోజు ప్రార్థించేవారు. నా అమ్మగారి ప్రార్థనను విని 2014వ సంవత్సరము ఒక అంకుల్ ద్వారా రక్షణ అనుభవమును పొందుకొన్నాము. కాని ప్రార్థనజీవితము ప్రభువుతో గల సంబంధము సరిగ్గా లేకుండా ఉన్నాము. ప్రతిరోజు కుటుంబ ప్రార్థన మాత్రము చేయుట కలదు.

**సరి, మీయొక్క అందమైన కుటుంబమును గురించి చెప్పారు... మీరు యవ్వన వయస్సులో ఎలా ఉండేవారు?**

నా యొక్క యవ్వన వయస్సులో ప్రతిరోజు 4 లేదా 5 చలనచిత్రాలను చూసేవాడిని. నా యొక్క స్నేహితులు చూసేసి నాకు పంపేవారు. దానిని నేను వేకువజామున 4 గంటల వరకు చూసేవాడిని. క్రొత్త సినిమాలు వస్తే మొదటి వ్యక్తిగా చూసి వచ్చి ఆ సినిమా కథను మా ఇద్దరిలో ఎవరు ముందుగా చెబుతాము అన్న పోటి మాలో ఉండేది. దానిని గురించే



మాట్లాడుకుంటు ఉండేవారము తప్ప వేరే ఎటువంటి మాటలు ఉండదు.

**యవ్వన వయస్సులో సినిమా చూడటములో లోతుగా ఉన్న మీలో ఎలా యేసు వచ్చారు?**

చెప్తాను.... 2022వ సంవత్సరము నాలుమావడిలో జరిగిన ప్రపంచ ఉజ్జీవ దర్శన మహోత్సవములో కలుసుకొన్నాను. ఆ కూడికకు వచ్చినప్పుడు కూడ "సమయము గడవదు, సినిమా చూద్దాము" అని చాలా సినిమాలు Download చేసి ఉన్నాను. 'రాత్రి సమయములలో ప్రార్థన జరుగలేదు అంటే సినిమా చూద్దాం' అని తలంచి వచ్చాను. కాని ఆ మహోత్సము ప్రారంభమునుండి ప్రతిమాట నాతో మాట్లాడినది. మొదట 'ఒకే ప్రార్థన శబ్దముగా ఉన్నదే ఎలా 5 రోజులు గడిపేది' అని అయిష్టముగానే ఉన్నాను. దేవుని వాక్యమును వినేకొద్ది సెల్ఫోన్ బానిసత్వమునుండి విడుదల పొందుకొనవలెనని నన్ను అప్పగించుకొని ప్రార్థించాను. అప్పుడు యేసయ్య నాతో మాట్లాడి నాకు విడుదలననుగ్రహించారు. అప్పుడు నాకు బానిసత్వమునుండి ప్రభువు విడుదల అనుగ్రహించారు అనునది గ్రహించుటకు వీలుకాలేదు. కూడిక ముగిసి రాత్రిపూట నిద్రపోవుటకు వెళ్ళినప్పుడు నేను ఎత్తి చూడవలెనన్న తలంపే రాలేదు. సినిమా చూడటముకొరకు నేను ఒక ఫోన్ ప్రత్యేకముగా ఉంచుకొనియున్నాను. ఆ ఫోనును తీయుటకు ప్రభువు నన్ను వదలలేదు. ఆ నాటినుండి ఈ నాటి వరకు ఏ సినిమా చూసేదేలేదు. ప్రభువు ఆ రోజు నా హృదయములో వచ్చినదానిని గ్రహించాను.

**సూపర్, ప్రభువు మిమ్మల్ని వెదకి వచ్చారు... దాని తరువాత మీ యొక్క ఆత్మీయ జీవితము ఎలా ఉనింది?**

ప్రతిరోజు 1½ గంటల సేపు దేశముకొరకు ప్రార్థించుచు వచ్చుచున్నాను. అదిమాత్రమే కాదు నా యొక్క స్నేహితుడును పోటిపడి సినిమాలను చూసేవారము. అతని పేరు సారుక్షణ్. అతడు కూడా ఈ బానిసత్వమునుండి విడుదల పొందుకొనుటకు ప్రార్థించాను. ఆ సమయములో శ్రీలంకలో జరిగిన ఒక



కూడికలో కలుసుకొని ప్రార్థించినప్పుడు, ఆతనిని దేవుడు సెల్ఫోన్ బానిసత్వమునుండి విడుదలచేశారు. ఇప్పుడు మేమిద్దరము ఒకటిగా గ్రంథమును చదివి ప్రార్థిస్తున్నాము. యేసుని తెలుసుకొనుటకు ముందు సినిమాలను గురించి మాత్రమే మాట్లాడుకుంటూ ఉండేవారము. కాని ఇప్పుడు లేఖన వాక్యములను గురించి మాట్లాడుచున్నాము.

**సూపర్... మీ స్నేహితుడు సారుక్షణ్ని దేవుడు రక్షించారు... ఆయన వద్ద అడుగుదామా? సారుక్షణ్ మీ గురించి, మీ జీవితమును గురించి వచ్చిన మార్పును గురించి చెప్పెదరా....**

నా పేరు సారుక్షణ్. నేను శ్రీలంకలో గల మట్టకలప్పు అనే ప్రాంతములో జీవించుచు వచ్చుచున్నాను. నా యొక్క తండ్రిగారు ఒక ఆటో డ్రైవరు. మ్మా ఇంట్లోనే ఉండేవారు. నాకు ఒక చెల్లెలు ఉన్నారు. అభిశాంత్ నాయొక్క స్నేహితుడు. మేము ఇద్దరము 18 సంవత్సరాలుగా స్నేహితులుగా ఉన్నాము. మేము వంశపారంపర్యముగా క్రైస్తవులము. చిన్న వయస్సులోనే బాప్తిస్మముపొందుకొనియున్నాము. నామమాత్రపు క్రైస్తవులుగా మాత్రము ఉండేవాడిని. సమయము దొరుకునప్పుడు మాత్రము ఆలయమునకు వెళ్ళి వచ్చే వాడిని. నేను సెల్ ఫోన్ కి బానిసగా ఉండేవాడిని. ఒక రోజుకు 4 లేదా 5 సినిమాలను చూసేవాడిని. నిద్రపోయే సమయము



తప్పించి మిగిలిన సమయములలో సినిమాలను మాత్రమే చూసేవాడిని. అదిమాత్రమే కాకుండా ఆ సినిమాలను చాలామందికి పంపి చూడమని చెప్పెవాడిని. నా యొక్క స్నేహితుడు అభిశాంత్ పంపే సినిమాలను చూసిన తరువాతనే నిద్రపోయేవాడిని. నేను సెల్ఫోన్కు బానిసగా ఉండినందువల్ల చదువుమీద నాకు శ్రద్ధ లేకుండా ఉండినది. అందువల్ల తదుపరి చదువుమీద శ్రద్ధ చూపలేకపోయేవాడిని.

**సరె సారుక్షణ్... మీ స్నేహితుడు యేసును అంగీకరించారు... మీకు కూడ యేసుని అంగీకరించాలని కోరిక ఉండేదా?**

అవును... నా యొక్క స్నేహితుడు ప్రపంచ ఉజ్జీవ దర్శన మహోత్సవములో వెళ్ళి వచ్చిన తరువాత, వాని వద్ద పెద్ద మార్పును చూశాను. అతను దేవునితో ఉండుటకు చూసినప్పుడు, నాలో ఒక కోరిక కలిగింది. నేనుకూడా దేవునితో మాట్లాడవలెను, నాకు కూడ సమాదానము కావాలి, బానిసత్వమునుండి విడుదల కావాలి అని కోరుకొన్నాను. ఆ సమయములో శ్రీలంకలో ఉజ్జీవ ఉపవాస ప్రార్థన జరుగుచున్నది అని విని, నేను కోరికతో కలుసుకొన్నాను. మొదటి రోజే యేసుయొక్క ముట్టుటను గ్రహించాను. అభిషెకములో నింపబడినాను.

3 రోజులు కూడికలో వెళ్ళినప్పుడు మొబైల్ సినిమాలు download చేసి యున్నాను. అక్కడికి వెళ్ళినతరువాత సినిమా చూడాలి అన్న కోరిక లేదు. ఒక నిమిషము కూడ ప్రార్థించని మోకళ్ళతో, ఉదయమున రాత్రిపూట ప్రతిరోజు 1½ గంట సేపు ప్రార్థించుచున్నాను. అదిమాత్రమేకాకుండా ఒక బృందముగా కూడి దేశముకొరకు ప్రార్థించుచు వచ్చుచున్నాము.

**అబిశాంత్, యవ్వనస్థులకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?**

“యవ్వన వయస్సులో మాత్రమే నావల్ల అన్నింటికి అనుభవించనవుతుంది. కాబట్టి యవ్వనవయ్యసులో అనుభవించేసి, కొంచెం రోజులకు తరువాత పరిశుద్ధముగా జీవిస్తాను” అని తలంచి మనయొక్క జీవితమును పాపములో జీవించుచున్నామంటే, మనము చేయి విడువబడినవారిగా మారిపోవుదుము. కాబట్టి ఈ రోజే రక్షణరోజు, ఈ రోజే అన్ని పాపములను అప్పగించి వదిలివేసి, ప్రభువు వద్దకు వచ్చునప్పుడు, యేసయ్య “నా ప్రియమైన కుమారుడా(ర్తె)” అని కౌగలించుకొని చేర్చుకొనును. ఆలస్యముచేయకుండా వెంటనే యేసుని వైపుకు రండి.

**ప్రియమైన యవ్వనస్థులారా! శ్రీలంక దేశములో పుట్టి పెరిగిన యవ్వనస్థులు అభిశాంత్ మరియు సారక్షణ్ పాపపు బానిసత్వమునుండి లేవనెత్తి ఈ రోజు ప్రపంచ ఉజ్జీవము కొరకు, శ్రీలంక దేశముకొరకు ఉత్తరవాదము తీసుకొని ప్రార్థించే స్నేహితులుగా దేవుడు మార్చియున్నాడు అంటే, మీరు కూడా ఈ రోజు ఇటువంటి బానిసత్వమునుండి ఉండినట్లయితే, దేవుని వద్దకు అప్పగించుకొని అడగండి. దేవుడు మిమ్ములను విడిపించి ఉజ్జీవములో ఉపయోగించుకొనును!**

JESUS REDEEMS MINISTRIES
యేసు విడిపించుచున్నాడు ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

హైదరాబాద్ లో
World Revival Prayer Centre
No. 6-3-1090/C/4, Rajbhavan Road,
Somajiguda, Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 /
81060 72222 / 73309 72020

చిత్తూరులో
World Revival Prayer Centre
D.No. 2-1016, 1st Floor, Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

Timing: 9:00 A.M. to 7:00 P.M.



దేశం కొరకు ప్రార్థన చేయండి, అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.
మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, సహో. మోహన్ సి లాజరస్

# గిద్యోను



## చదువుము: న్యాయాధిపతులు 6 – 8 అధ్యాయములు

యెహోషువ తరువాత ఒత్నీయేలు, ఏహూదు, షమ్గరు, దెబోరా అని చాలా న్యాయాధిపతులను ప్రభువు అందించారు. గడచిన 4 నెలలుగా 4 న్యాయాధిపతులను గురించి చూసాము. ఈ నెల 5వ న్యాయాధిపతి గిద్యోను గురించు చూడబోవుచున్నాము.

## పరిచయము

గిద్యోను అంటే 'నరికేవాడు' లేదా 'తాకిడిచేసేవాడు' అని అర్థం. ఇతను ఒఫ్రాకు చెందినవాడు. తండ్రి పేరు యోవాషు. ఇతను బయలు తోటను నరికి వేసినప్పుడు, జెరుబ్బాబెలు అని తన తండ్రి ద్వారా మరొక పేరు పొందుకొన్నాడు. పిలువబడినప్పుడు మిక్కిలి తగ్గింపుతో నడుచుకున్నాడు. బయము ఉన్నప్పుడు కూడా ప్రభువునందు బయపడి ప్రభువునందు బయలు బలిపీఠమును, తోటను రాత్రికి రాత్రే నాశనంచేశారు. ప్రభువు వద్ద సూచనను అడిగి, ఇశ్రాయేలును తన చేతులతో రక్షించుటకు తనను అప్పగించుకున్నాడు.





### మంచి విషయాలు

- సమస్యను సృష్టించిన హెబ్రీయులను సమయోచితమైన మాటతీరుతో పరిష్కరించారు.
- తనను ఎగతాళి చేసిన అన్యజనులకు ముళ్ళతో గుణపాఠం నేర్పించారు.
- విజయము పొందుకొనినందువలన రాజుగా పదవిని అలంకరించుటకు ఒప్పుకొనలేదు.
- తనను నడిపించినవారు మార్గము తప్పిపోయినకూడా గిద్యోను దారితప్పలేదు.

### యుద్ధముజరిగించుట, జయము పొందుకొనుట

- గిద్యోనును అతనితో ఉండిన 100 మంది పాళెమునకు ముందుగా వచ్చి బూరను ఊది, తమ చేతులలో ఉండిన కుండలను పగులగొట్టెను. అదే విధంగా మిగిలినవారు బూరనూ ఊది కుండలను పగులగొట్టి మిక్కిలి శబ్దముతో అర్భాటముచేశారు. అప్పుడు ప్రభువు దండులో దిగి ఒకరి ఖడ్గమును మరొకరికి విరోధముగా లేవనెత్తెను.
- చేతిలో ఖడ్గము తీయకుండా దివిటీలను, కుండలను, బూరలను ఉపయోగించిన 300 మందితో పెద్ద సైన్యమును ఎదిరించి విజయమును పొందుకొన్నారు.
- బయమైన స్వభావముతో పిరికివాడిగా ఉండిన, గిద్యోనుతో ప్రభువు మాట్లాడినప్పుడు, ఆయన మాటకు లోబడినందువలన 1 లక్ష 35 వేలమందిని జయించుటకు బలమును అనుగ్రహించాడు.



### బలహీనతలు, ఓటములు

- దేవునియొక్క ఆలోచననుండి బయలుపడి, దోచుకొనబడిన వస్తువులను ఏఫోదుగా మార్చెను. బంగారముతో చేసిన ఏఫోదును ఇశ్రాయేలీయులు మ్రొక్కి మార్గముతప్పిపోవుటకు కారణమాయెను.
- ఈ విషయము గిద్యోనుకు అతని ఇంటివారికి ఉరిగానుండెను.




# శిక్షణ... ప్రయత్నము...

నేను ఒక ప్రైవేటు పాఠశాలలో ఉపాద్యాయవృత్తి చేయుచున్నాను. నాను నాన్న లేరు, అమ్మగారు కూడా చాలా వ్యాధితో ఉన్నందువల్ల నేను వారిని చూసుకుంటూ తొందర తొందరగా పాఠశాలకు వెళ్ళవలెను. ఉదయము 8:30 గంటలకు ప్రారంభిస్తే సాయంత్రం 5:30 గంటల వరకు నేను పాఠశాలలోనే ఉంటున్నాను. నా ఇల్లు చాలా దూరములో ఉన్నందువల్ల 7 గంటలకు మాత్రమే ఇంటికి వెళ్ళి మా అమ్మగారిని చూసుకోనవుతుంది. పాఠశాలలో ఇచ్చే జీతము నాకు సరిపోనందువల్ల ఇంట్లో ట్యూషన్ చెబుతూ వస్తున్నాను. పాఠశాలలోను ఇంట్లోను పనిబారము అత్యదికముగా ఉన్నందువల్ల, నా వల్ల పాఠశాలలో విద్యార్థులపైన శ్రద్ధ చూపలేకపోవుచున్నాను. విద్యార్థులకు నా మీద మంచి అభిప్రాయము లేనందువల్ల, Principal గారివద్ద నా గురించి తప్పుగా అర్జీ ఇచ్చియున్నారు. కాబట్టి యాజమాన్యం నా వద్ద రాజీనామ చేయమని అడిగింది. ఇందువల్ల నేను మిక్కిలి మానసిక ఒత్తిడికి గురయ్యాను. నా కుటుంబమునకు ఈ ఆదాయమే తప్ప వేరే ఏది లేదు. నేను దీనిని ఎలా పరిష్కరించాలి? – శేఖర్.

ప్రియమైన తమ్ముడు శేఖర్! మీ యొక్క కఠోర శ్రమ, పని బారము బాగ అర్థమవుచున్నది. ఒక వైపు తల్లిగారిని బాగ చూసుకోలేని పరిస్థితి, మరో మీ యొక్క ఉపాధ్యాయవృత్తిని చక్కగా చేయలేదే అన్న చింత మిమ్ములను బాదించుచున్నది.

నా యొక్క ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా చేయలేకపోవుచున్నానే అని చింతించేటప్పుడు ఆ ఉపాధ్యాయ వృత్తి కూడా చేయి వదలిపోయే పరిస్థితిలో ఉన్నది అన్నటువంటి బయము బాగా ఉన్నది.

శేఖర్! ఈ ఇబ్బందికరమైన పరిస్థితినుండి ఖచ్చితముగా మీరు బయటకు రానవుతుంది. అందుకు మీరు కొన్ని ప్రయత్నాలను, సాధనలను (Efforts & Exercise) చేయవలెను. ఏ పాఠశాలలో విద్యార్థులకు సరిగ్గా పాఠము బోధించలేదో, అదే పాఠశాలలో ఒక Outstanding teacher మరియు First Class ఉపాధ్యాయుడు అన్న పేరును పొందనవుతుంది.

## ముందుగా మీయొక్క వృత్తిని గొప్పగా భావించుకోవాలి.

- ఒక ఉపాధ్యాయుడు విధ్యార్థులకు బోధించే ఉపాధ్యాయుడు మాత్రమే కాదు, తనయొద్ద మెలిగే విద్యార్థులకు, బలమును కలిగించి, వారిని మంటిలోనుండి తీసి మాణిక్యముగా మార్చువారు.
- ఒక ఉపాధ్యాయుని క్రమశిక్షణ, పర్యవేక్షణ ఒక విద్యార్థిని గొప్ప మనిషిగా మారుస్తుంది.
- ఒక ఉపాధ్యాయుని ప్రేరేపణ, వ్యక్తిత్వం ఒక విద్యార్థిని విజ్ఞానిగాను, అంతరిక్ష పరిశోధకునిగాను మారుస్తుంది.
- ఇటువంటి కొన్ని శిల్పాలను తయారుచేసే గొప్ప శిల్పే ఉపాధ్యాయుడు.
- ఒక విద్యార్థియొక్క జ్ఞాననేత్రములను మాత్రము తెరిచేవాడు! ఉపాద్యాయుడు కాదు, ఆ కన్నులకు ఒక వెలుతురును, గొప్పతనముయొక్క శిఖరము వైపు పరుగెత్త చేసే తలంపుతో, విశ్రాంతి లేకుండ పరిగెత్తె శిక్షకుడే ఉపాద్యాయుడు.
- ఇటువంటి ఉపాధ్యాయ వృత్తియొక్క అవసరతను, గొప్పగాను, మంచిలక్షణమును, బలము తెలియనందువల్లనే, ఈ రోజు చాలా మంది ఉపాధ్యాయులు కష్టపడుచున్నారు, చాలా ఉపాధ్యాయులను కష్టపెట్టుచున్నారు.



**చేయవలసిన ప్రయత్నము:** **మీ విద్యార్థుల గురించి మీరు బాగా ఎరిగి యుండవలెను, వారు ఏ స్థితిలో ఉన్నారు అని తెలుసుకొనుటకు కొన్ని ప్రయత్నములు.**

- ఒక తరగతిగదిలో 50 మంది విద్యర్థులు ఉంటే, అందులో 20% విద్యార్థులు చదువుటకు ఇష్టములేనివారు.
- 10% విద్యార్థులు ఉపాధ్యాయునికి ఇబ్బందికి కలిగించేవారు.
- 10% విద్యార్థులు గోడమీద పిల్లివలె ఇటు, అటు ఉండేవారు.
- 20% విద్యార్థులు నేర్చుకునే ఉద్దేశముకలవారు.
- 30% విద్యార్థులు పొగడటముద్వారా, ప్రేమతో మాట్లాడుటద్వారాను అభివృద్ధి చెందే గుణము గలవారు.
- 10% విద్యార్థులు చదివి ముగించి పెద్దవారిగా కావలెను మిక్కిలి ఉన్నతమైన లక్ష్యము కలిగినవారు.

**ఇలా మీ తరగతిలో ఉన్న విద్యార్థులను విభాగించి వారియొక్క కోరికను తెలుసుకొనవలెను.**

**పైన చూపబడిన విద్యార్థులయొక్క మానసిక స్థితిని ఎరిగిన మీరు, దానికి తగినట్టుగా మీ యొక్క విధానమును ప్రారంభించవలెను.**

- **20% - చదివే ఉద్దేశములేనివారికి చదువులో శ్రద్ధ కలగవలెను ఏమి పద్ధతిని అవలంభించాలి?**
- **10% - ఇబ్బందికలిగించే విద్యార్థులకు ఏమి బాధ్యత అప్పగించుట?**
- **10% - గోడమీద పిల్లివలె ఉండేవారికి క్రమశిక్షణను, పర్యవేక్షణను చేయుట.**
- **20% - నేర్చుకునే ఉద్దేశముకలవారికి ఎలా ప్రోత్సాహపరచడము?**
- **30% - మెచ్చుకోవలసినవారిని ఎలా, ఎప్పుడు మెచ్చుకోవాలి?**
- **10% - చదివేవారికి ఎలా పదునుపెట్టి, అభివృద్ధి చెందుటకు సహకరించాలి?**

ఇలా మీరు మీ తరగతిలో ఉండే అందరు విద్యార్థులను, ఎరిగి వారికి పాఠాలను ఏర్పరచి మంచివిషయాలను బోధించునప్పుడు

- విద్యార్థుల మధ్యలో ఒక మార్పు ఏర్పడుతుంది.
- ఎవరు మిమ్మల్ని వద్దు అని చెప్పారో, వారే మీరు మాత్రమే కావాలి అని చెప్పుటకుకూడ అవకాశము ఉంది.

ఇలా కొన్ని ప్రయత్నములను, శిక్షణలను మీరు పొందుకొనునప్పుడు, ఒక మంచి ఉపాధ్యాయుడుగా మారుటకు అవకాశము కలదు. పరిశుద్ధగ్రంథములో ఒక వాక్యము కలదు, "తన పనిలో నిపుణతగలవానిని చూచితివా? అల్పులైనవారి యెదుట కాదు వాడు రాజుల యెదు టనే నిలుచును". (సామెతలు. 22:29). మీరు జాగ్రత్తగా ఉండి, నిజముగా, సామర్థ్యముతో పనిచేస్తే మీరు Terminate కాలేరు. బదులుగా Promotion పైన Promotion పొంది హెచ్చింపబడెదరు. Hard Workకు బదులుగా Smart Work చేయుటకు ప్రయత్నించండి. విజయము మీకు నిశ్చయము. ప్రార్థించి పనిచేయండి!

పైగా ట్యూషన్ చెప్పుట, కొంచెం బరువు ఎక్కువగా ఉండినట్లయితే కొద్ది రోజులకు ఆపివేసి వ్యాదితో ఉండే మీ అమ్మగారికొరకు ప్రార్థించి, వారిని ప్రేమతో చూసుకోండి. మీరు మీ తల్లిగారికొరకు శ్రద్ధతో ప్రార్థించవచ్చును, వారితో మీరు మంచి సమయాన్ని గడిపుతున్నప్పుడు వారియొక్క ఆరోగ్యములో మీరు మార్పును చూడగలరు.



"దేనిని గూర్చియు చింతపకుడి, గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును." (ఫిలిప్పీయులకు 4:6,7) అన్న వాక్యమునుబట్టి ప్రభువు మీయొక్క అవసరతలను అన్నింటిని సమృద్ధిగా మార్చి మిమ్ములను ధృఢపరచును. ప్రార్థించి పనిచేయండి!




# ధైర్యము కలిగియుండుము!

రెండవ ప్రపంచ యుద్ధసమయమందు నాజీల హత్యా శిబిరాలలోకూడ ప్రజలు ప్రశాంతంగా పడుకున్నారు. ఏ నమ్మకము ఈ నిద్రను తీసుకొనివచ్చిందని వారివద్ద అడిగినప్పుడు, “రేపు నిశ్చయము మంచి రోజుగా ఉంటుంది అన్నటువంటి వారియొక్క నిశ్చయమైన నమ్మకము చాలమందిని ప్రాణాలతో బ్రతకనిచ్చింది. “పడుటకన్నా ఒక్క సారి విజయమును పొందుకొంటావు” అన్న చైనా సామెత కలదు. మీ కలకు నేరుగా ప్రయాణిస్తున్నప్పుడు కొన్ని ఆలస్యములును ఓటములును వచ్చును. దానిని చూసి సోలిపోకుండా మీ హృదయమును ధృఢపరచి మనసు కదలకుండా లక్ష్యము వైపుగా పరిగెత్తుటకు ప్రారంభిస్తే ఖచ్చితముగా విజయమును పొందుకుంటారు.

ఇండియాలో ప్రతివీధిలోన, క్రికెట్ ఆట ప్రతిఒక్కరి మనస్సులో మూలాన, మనము కూడా ఇండియా జట్టులో చేరి కలిసి ఆట్లాడవలెను అన్న కోరిక కలుగుతుంది. అటువంటి కలలతో తన క్రికెట్ ప్రయాణమును ప్రారంభించినవారే తంగరాజ్ నటరాజన్. సేలం జిల్లా చిన్నపంబట్టిలో పవర్లూమ్ కార్మీకుడైనటువంటి తండ్రి, రోడ్డు ప్రక్కన్న భోజనము అంగడిని నడుపుచున్న అమ్మ, ఇలా పేదకుటుంబములో జన్మించిన ఇతను తనయొక్క కలవైపుగా పరిగెత్తుటలో ధృఢముగా ఉన్నారు. కఠోరమైన శిక్షణలో దొరికే అవకాశాలు అన్నింటిని సరిగ్గా వినియోగించి తమిళనాడు కొరకు రంజి కప్పులో ఆట్లాడి అందరి మన్ననలను పొందుకున్నారు. పెద్ద కలలతో ఉన్న ఇతని జీవితములో ఇతని యొక్క బంతి విసిరే పద్ధతి తప్పుగా ఉన్నది అని చెప్పి క్రికెట్ జీవితాన్నికి ఒక సంవత్సరము ముట్టడివేసినప్పుడు, మనసు తొట్రిల్లకుండా తనయొక్క మనసును ధృఢపరచి, కఠోరమైన ప్రయత్నములో పాలుపంచుకొని, మరల తనయొక్క క్రికెట్ కలవైపుగా జరుగుటకు ప్రారంభించారు.





IPL ఫోటీలలో అందరి చూపు త్రిప్పుకొని, ఇండియ జట్టులో స్థానమును సంపాదించి ఒకే రౌండ్ ప్రయాణములో మూడు రకాలైనటువంటి అంతర్జాతీయ పోటీలలో పరిచయమైన మొదటి ఇండియా క్రికెట్ ఆటగాడు అయ్యారు. దాని తరువాత ఇండియా జట్టులో వరుసగా అవకాశాలు రాకపోవడముతో సోలి పోకుండా, మనసు కదలకుండా తనయొక్క స్వంత గ్రామములో క్రికెట్ మైదానమును ఏర్పాటుచేసి మంచి నాణ్యమైన క్రికెట్ ఆటగాలను తయారు చేయుచు వచ్చుచున్నాడు. మనయొక్క కలలు ప్రణాళికలు నెరవేరని పక్షములో హృదయము సోలిపోయి కదిలిపోవుచున్నది. తరువాత ఏమి చేయాలి అని ఆలోచించి కార్యాచారణ చేయని స్థాయికి మనయొక్క హృదయము బలమును నమ్మకమును కోల్పోవుచున్నాము. మీ చుట్టు చాలా రకాలైనటువంటి పోరాటములు, ఇక్కట్లు, ఆర్థిక సమస్యలు, భవిష్యత్తుగురించిన భయములు వచ్చునప్పుడు బలమును కోల్పోకండి. "…. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాననెను". (యోహాను 16:33) అని చెప్పిన యేసును విశ్వసించి ధృఢమనస్సుతో ఉండండి, ఆయన మీయొక్క అవసరతలను నెరవేర్చును.

యెరూషలేములో ఆలయమును నిర్మించులాగున కోరేషు రాజుద్వారా పంపబడిన సమూహము, జెరుబ్బాబేలు నాయకత్వములో సుమారు 900 మైలులు ప్రయాణము చేసి ఆలయ నిర్మాణ పనిని యెరూషలేములో ప్రారంభించారు. దేవాలయముకొరకైన పునాదులు వేయబడి, ప్రభువుకు ఆలయమును నిర్మించుచున్నారు అన్న వార్తను విని శత్రువులు "…… యూదావంశస్థులకు ఇబ్బంది కలుగజేసి కట్టుచున్న వారిని బాధపరచిరి". (ఎజ్రా 4:4) వారి తలంపులను అబద్ధపరచవలెనని పనులను చేశారు. దాదాపుగా 16 సంవత్సరములు ఆలయ నిర్మాణపని అడ్డుపడింది. దీనివల్ల ఆలయ నిర్మాణ పనిని ప్రారంభించిన అనేకులు అలసిపోయి ఆపివేశారు. తదుపరి ఏమి చేయవలెనని వారు చర్యను కోల్పోయి, "ప్రభువుయొక్క ఆలయమును నిర్మించుటకు తగిన కాలము రాలేదు" అని వేచియున్నారు. అప్పుడు ప్రభువు హగ్గయి ప్రవక్త ద్వారా జెరుబ్బాబేలు హృదయమును, చేతులను తొట్రిల్లకుండా ధృఢపరచి, ఆలయ నిర్మాణ పనులను మరల ప్రారంభింపజేశారు. తనయొక్క జీవితములో వ్యతిరేకతలు, పోరాటములు, మనుషుల ద్వారా హానికరమైనవి వచ్చినప్పుడు కూడ జెరుబ్బాబేలు సోలిపోలేదు. "వాని హృదయము యెహోవాను ఆశ్రయించి స్థిర ముగానుండును వాడు దుర్వార్తకు జడియడు." (కీర్తనలు 112:7) అన్నటువంటి దేవుని మాటను బట్టి జెరుబ్బాబేలు నిబ్బరముగల హృదయముతో ఉండి ఆలయమును నిర్మించాడు.

ప్రభువైన యేసు క్రీస్తు మీ ద్వారా, ఏమేమి చేయాలి నిర్ణయించియున్నాడో దానిని తప్పక నెరవేరుస్తాడు అనుటలో ఎటువంటి సందేహములేదు. మీ జీవితములో పోరాటములు, ఇక్కట్లు వచ్చునప్పుడు సోలిపోకుండా, మెలకువతో ధృఢముగా ధైర్యముగానుండి, ప్రభువు నాతో ఉన్నారు అన్న నమ్మకముతో హృదయమును కదలనీయకుండా, మీరు ముందుకేగి వెళ్ళునప్పుడు తప్పకుండా విజయమును పొందుకుంటారు.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! మీ యొక్క గతించిన కాలమును ఉంచుకొని భవిష్యత్తును చూసి భయపడకండి. ఇక్కడైన మీ పరిస్థితిని మార్చుటకు బలముగల దేవుని మాటలను, వాగ్దానములను ఎత్తి చూడండి. "కాగా మీరు బలహీనులు కాక ధైర్యము వహించుడి, మీ కార్యము సఫలమగును". (2 దినవృత్తాంతములు. 15:7) అని ప్రభువు చెప్పుచున్నారు. జెరుబ్బాబేలు జీవితములో వ్యతిరేకమైన విషయములు జరిగినప్పుడు అతడు మనసు తొట్రిల్లకుండా ప్రభువును నమ్మికొని ఉండి, విషయములను అనుకూలముగా మార్చుకున్నాడు. మీ పరిస్థితులను చూసి, సోలిపోకండి. " ధైర్యము వహించుడి, మేలుచేయుటకై యెహోవా మీతోకూడ ఉండును". (2 దినవృత్తాంతములు 19:11) ప్రభువు మీతో కూడ ఉండి విజయముననుగ్రహించును!**



# యవ్వనస్థుల ఉజ్జీవ కూడిక!

(నాగపట్నుము, మయిలాడుదుర్రై, చెంగల్పట్టు, తిరువేంగటం, తిరువనంతపురం)





దేవుని దర్శనము నెరవేరుటకు జిల్లాల వారిగా, మండలాలవారిగా సువార్తను ప్రకటించుటకు యవ్వనస్థులను లేవనెత్తుటకు ప్రణాళికను అనుగ్రహించి, దాని ప్రకారము చాలా జిల్లాలకు గ్రామములకు వెళ్ళి యవ్వనస్థులు ఉజ్జీవ కూడికను జరిపించుటకు దేవుడు కృపను అనుగ్రహించుచున్నాడు. ప్రతినెల చాలా జిల్లాలలో, మండలాలుగా కూడిక జరిపించి యవ్వనస్థులు సువార్త ప్రకటించుటకు, ప్రార్థించుటకు ప్రోత్సహించి దేవుడు కృపను అనుగ్రహించారు. గడచిన జూలై నెల నాగపట్నుము, మయిలాడుదుర్రై మరియు చెంగల్పట్టులో జరిగిన కూడికలో 1,596 యవ్వనస్థులు కలుసుకొని ఉజ్జీవ దర్శనమును పొందుకొని, సువార్తను ప్రకటించుటకు దేవుని సలహాను అభిషేకమును పొందుకొని వెళ్ళారు. అదిమాత్రమేకాకుండా సుమారు 32,000 కరపత్రములను తీసుకొని, వారి వారి గ్రామములకు వెళ్ళి కరపత్ర పరిచర్య చేసి ఆత్మలను ఆదాయము చేసెదము అన్న దర్శనముతో వెళ్ళారు. దేవునికి మహిమ కలుగును గాక!





















happy

# సంతోషంగా ఉండండి!

కావున సంతోషముగా నుండుటకంటెను తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుటకంటెను, శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలిసికొంటిని. (ప్రసంగి 3:12) అని సొలొమోను చెప్పుచున్నారు. ఈ లోకములో మానవుడు జీవించే కాలములో సంతోషకరముగా ఉండుట, ప్రాణముతోనున్నప్పుడు మంచి చేయుటే, దేవుడు మనుషులకు ఉంచియున్న మంచి విషయము!



మీరు సంతోషముగా ఉండాలి! ఇదే దేవుడు మీ కొరకు ఉంచుకొనియున్న మంచి విషయం. మనము సంతోషముగా, ఉల్లాసముగా ఉండాలి అని దేవుడు కోరుచున్నాడు. యవ్వనస్థులగురించి దేవుడు మాట్లాడినప్పుడు; “యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము.....” (ప్రసంగి 11:9) అని చెప్పుచున్నాడు.

మనము సంతోషముగా ఉండాలి అనుటకొరకే, దేవుడు తనయొక్క రూపము చొప్పున మనలను సృష్టించాడు. సంతోషకరముగా ఉండుటే దేవుడు మనకొరకు ఉంచియున్న మంచి! “ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెబుతున్నాను ఆనందించుడి.” (ఫిలిప్పీ.4:4). మనము ఎల్లప్పుడు ప్రభువునందు సంతోషముగానుండుటే ప్రభువు మనలను రక్షించి ఆయనయొక్క పిల్లలుగా మార్చియున్నాడు.


ఈ రోజు “నేను రక్షింపబడ్డాను, అభిషేకము పొందుకొన్నాను” అని చెప్పునప్పుడు ఎంత మంది సంతోషకరముగానున్నారు? చాలామందితో వ్యక్తిగతంగా మాట్లాడి చూడండి, “ఏమి జీవితము ఇది, నాకు ఎవరు ఉన్నారు, ఎందుకు ఈ లోకములో జీవించాలి” అని సంతోషములేకుండా మాట్లాడే ప్రజలే అధికముగా నున్నారు.” ప్రభువు, మమ్ములను సంతోషముగా ఉంచియున్నారు, ప్రభువు మాకు ఒక లోటు కూడ ఉంచలేదు” అని సంతోషముగా చెప్పేవారు చాలా కొంతమందిమాత్రమే. మీరు సంతోషముగా ఉండునప్పుడు ఏమి జరుగుతుంది?

## అద్భుతములను చూసెదరు?

“దేశమా, భయపడక సంతోషించి గంతులు వేయుము, యెహోవా గొప్పకార్యములు చేసెను.” (యోవేలు 2:21). ప్రభువు, మీకు గొప్ప కార్యములను చేయును, దాని తరువాత సంతోషించి గంతులు వేయండి అని లేఖనము మనకు చెప్పలేదు. ముందుగా “సంతోషించి గంతులువేయండి, అప్పుడు ప్రభువు మీకు గొప్పకార్యములు చేయును” అని ప్రభువు చెప్పుటకు కారణము ఏమి? సమస్యలు, పోరాటములు, వ్యాధుల మధ్యలో మనము ప్రభువునందు సంతోషించి గంతులువేయునప్పుడు, ప్రభువు మీద మనము ఉంచుకొనియున్న విశ్వాసమును మనము బయలుపరుస్తాము. అదే నిజమైన విశ్వాసము.

పౌలు, సీల చెరసాలలో కొట్టబడి గాయపరచబడి చేతులు, కాళ్లు కదలనీయని స్థితిలో చెక్కతో కట్టబడియున్నప్పుడు మధ్యరాత్రిలో ప్రార్థన చేసి, దేవుని స్తుతించి పాడారు. వారు చెరసాలలో కన్నీటి ప్రార్థన చెయ్యలేదు, బ్రతిమలాడే ప్రార్థన చేయలేదు. వారు దేవుని స్తుతించి పాడినారు. సంతోషము ఉంటేనే పాట పాడనవుతుంది?

హృదయమునందు సంతోషము ఉంటేనే సంతోషముతో పాడనవుతుంది. పౌలు సీల చెరసాలలో





బందింపబడినప్పుడు, “యేసు క్రీస్తుకూడ ఈ చెరసాలలో బందింపబడ్డారు. ఆయన మాతో కూడా ఉన్నారు” అని విశ్వసించారు. అందువల్లనే ప్రభువును సంతోషముతో పాడారు. అందువల్లనే కట్లు తెంపబడినాయి, అద్భుతములను చూసారు. మీరు కూడ ప్రభువునందు సంతోషించి గంతులు వేయవలెను. ‘యేసు ఎల్లప్పుడు నాతోనే ఉన్నారు’ అనేటువంటి సంతోషము ఆనందం, గంతులువేయునటువంటి స్వభావము మీలోనుండవలెను. అప్పుడు అద్భుతములను చూస్తారు.

## హృదయవాంచలను తీర్చును!

“యెహోవానుబట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును” (కీర్తనలు. 37:4). మీ హృదయము వాంచలను ప్రభువు తీర్చాలి అంటే, ముందుగా, ప్రభువువద్ద సంతోషముగా ఉండుటకు అలవరచుకోవాలి.

లేఖనములో హన్నా అనే మహిళ ప్రభువు తనకు ఒక కుమారుడిని అనుగ్రహించునట్లు ఏడ్చి ప్రార్థించింది. దానిని చూసిన ఏలీ “సమాదానముతో వెళ్ళుము; నీవు ఇశ్రాయేలీయుల దేవునివద్ద కోరిన కోరిక ప్రకారముగా నీకు అనుగ్రహించును” అన్నారు.



దీని తరువాత హన్నా దుఃఖముతో లేదు అని 1 సమూయేలు 1:17,18వ వాక్యములో చదువుచున్నాము. దేవుని వద్ద విన్నపము చేసి ఆయన పాదముల వద్ద తనయొక్క భారమును దింపివేసిన తరువాత హన్నా దుఃఖముఖముతో లేదు. అంటే ఆమె అడిగినవాటిని ప్రభువు ఖచ్చితముగా అనుగ్రహిస్తారు అని విశ్వసించి ప్రభువునందు ఆనందించి గంతులువేసెను. కాబట్టి ప్రభువు ఆమె హృదయవాంచను తీర్చెను.

ఈ నాడు, చాలా మంది దేవుని పిల్లల హృదయములలో సంతోషములేదు. కారణం వారు ప్రభువుయొక్క సమూహములో హన్నావలె కూర్చొని ఆయనతో మాట్లాడుటలేదు. ఆయన యొక్క సమూహములో కూర్చొని ఆయనయొద్ద మనసువిప్పి మాట్లాడి చూడండి. ఆయన మిమ్మును సంతోషపరచును. ప్రభువునందు మీరు సంతోషకరముగానుండినట్లయితే, మీరు కోరినదానిని ఆయన తీర్చును. ప్రభువుతో మనము మాట్లాడుట, ఒక తండ్రి కుమారుని బంధము, ఆయన ఎక్కడో సింహాసనమునందు కూర్చొని, ఒక బొమ్మను ఆట్లాడించునట్లు, మనలను ఆడించువాడు కాదు. మన దగ్గరకువచ్చి, మనతో మాట్లాడే ఒక మంచి తండ్రి. ఆయన మనలను ఎల్లప్పుడు సంతోషపరచుటకు కోరుచున్నాడు. యేసుని పాదాలచెంతకు వెళ్ళి కూర్చొని ఆయనతో మాట్లాడి సంతోషించండి ఆయన మీతో మాట్లాడును! మీ యొక్క హృదయవాంచలను అనుగ్రహించి మిమ్ములను సంతోషపరచును!.

**ప్రియమైనవారలారా! “ప్రభువునందు సంతోషించునప్పుడే మీకు బలము” (నెహెమ్యా 8:10) అని గ్రంథము చెప్పుచున్నది. మనము జీవించి ఈ రెప్పపాటు జీవితములో కష్టాలు, అలసటలు, బలహీనతలు, నింద మరియు అవమానము తీసుకొనివచ్చి మనయొక్క సంతోషమును చెరిపివేయుటకు సాతాను దారి వెదకును. కాని మనము ఎల్లప్పుడు ప్రభువు యొక్క సమూహములో సంతోషించి గంతులు వేయునప్పుడు, ఆయన తనయొక్క దైవిక బలముతో మనలను నింపు నడిపించుటకు తగినవాడు!**

# ధృఢమైన మనసు కలిగియుండండి...





చాలా కష్టాలను, నష్టాలను అనుభవించిన యోబు, దేవుని మీద కలిగిన నమ్మకములో తొట్రిల్లకుండా. ఒకే రోజు అన్ని సంబందాలను కోల్పోయారు. తనయొక్క భార్య తప్ప 10 మంది పిల్లలను ఒకే సమయమున కోల్పోయారు. కంటి రెప్పపాటున ఈయన జీవితము తలక్రిందులుగా మారింది. శరీరమంతా పుండ్లతో బాధింపబడి, ఒక చిల్ల పెంకు తీసికొని తనను గీరుకొనియుండెను. భార్య దూషించెను, స్నేహితులు అతనిని పెద్ద పాపము చేసిన వాడని మాట్లాడారు. అయినా కాని 'దేవునివద్దనుండి మంచిని పొందుకొనిన మనము చెడుని పొందుకొనవలెను' అని ఉత్తముడిగా ధృఢముగా నున్నాడు. యోబు మనుష్యుల యొక్క ఆలోచనను వినలేదు. దేవునితో మాత్రము ఏకాంతముగా సంబంధము కలిగియుండిన యోబు సోలిపోలేదు. యోబు తనయొక్క చివరిదినాలలో రెండంతలుగా ఆశీర్వాదములను పొందుకొన్నారు అని లేఖనములలో మనము చదవగలము (చదువుము: యోబు 13:15-18; 23:8-17).

**ప్రియమైన యవ్వనస్థులారా! సాతాను యోబు తొట్రిల్లవలెనని చాలా పరిస్థితులను తీసుకొనివచ్చినప్పుడు కూడ, ప్రభువు మీద నమ్మకమునుంచి ధృఢమైనమనస్సుతో అన్నింటిని సహించారు. ఆశీర్వాదమును పొందుకొన్నారు. మీరు కూడ అన్నింటిని కోల్పోయి ధృఢత్వాన్ని కోల్పోయి ఉన్నారా? ప్రభువు మీద నమ్మకముంచండి, అయన మిమ్మల్ని ధృఢపరచును!**

మహిళా ప్రవక్తయైన దెబోరా, బారాకునొద్ద, నీవు 10,000 మందిని పిలుచుకొని కీషోను ఏటియొద్దకు వెళ్ళుము, అక్కడ యాబీను సైన్యమునకు ఎదురుగా నీవు యుద్ధము చేయవలెను, యాబీను సైన్యాధిపతియైన సీసేరాను అక్కడ ఓడించెదవు అని ప్రభువు చెప్పమన్నాడు ఆయన తెలియజేసింది. ఆ విషయమును విన్నప్పుడు బారాకు, ఒంటరిగా వెళ్ళుటకు బయపడి, "నీవు నాతో వస్తేనే నేను వెళ్తాను" అని చెప్పారు. అందుకు దెబోరా, నేను వస్తున్నాను, కాని నీవు వెళ్లే ప్రయాణములో కలిగే ఘనత నీకు కలుగదు. ప్రభువు సీసేరాను ఒక స్త్రీ చేతికి అప్పగించునని చెప్పెను. బారాకును అతనితో ఉన్న 10,000 మంది సీసేరాయొక్క పెద్ద సైన్యముతో యుద్ధము చేయుటకు కొండనుండి దిగివెళ్లెను. అప్పుడు సీసేరా ఏటియొద్ద వరద పారునట్లు సీసేరా యుద్ధ రథములు బురదలో చిక్కుకొనెను. కాని సీసెరా తనయొక్క రథమునుండి దిగి పరుగెత్తెను. బారాకును అతనియొక్క వీరులు సీసేరాయొక్క సైన్యమును ఓడించారు. కాని సీసేరాను యాయేలు అనే మహిళా ద్వారా చంపబడ్డాడు (చదువుము: న్యాయాధిపతులు. 4వ అధ్యాయము).

**ప్రియమైన యవ్వనస్థులారా! బారాకు దేవుడు చెప్పిన మాటకు లోబడకుండా, ధృఢత్వములేకుండా, వాగ్దానముచేసిన ప్రభువును నమ్మకుండా దెబోరా మీద నమ్మకమును ఉంచుకున్నాడు, ప్రభువు సీసేరాను ఆమె చేతిలో అప్పగించెను.**



# ధృఢత్వములేనివారు...



## 12 వేగులు

దేవుడు మోషేవద్ద, 'ప్రతి గోత్రమునుండి ఒకరిని ఎన్నుకొని, అందులో 12 మందిని కనాను దేశమును వేగు చూచుటకు పంపు, ఆ దేశమును ఇశ్రాయేలీయులకు ఇచ్చెదను' అనెను. మోషే 12 మందిని ఎన్నుకొని, 'ఆ దేశములో నివాసముండే ప్రజలు ఎటువంటివారు, ఆ దేశము ఎటువంటిది అని చూసి రండి' అని యెహోషువను, కాలేబును చేర్చి 12 వేగులను పంపెను. 40 రోజుల తరువాత అది మంచి దేశము, అక్కడ ఉండే ప్రజలు బలవంతులు, నగరమును చుట్టు పెద్ద ప్రాకారముకలదు అని నమ్మకములేనివారివలె మాట్లాడారు. మనము వారిని జయించవచ్చును, వెంటనే వెళ్లెదము అని కాలేబు అన్నారు. మిగిలిన 10 వేగులు వద్దు, ఆ ప్రజలు రాక్షసులవలె ఉన్నారు! వారికి ముందు వారికి ముందుకు మేము మిడతలవలె నుంటిమి అని చెప్పారు, మనము 'వేరొక నాయకుడిని ఎన్నుకొని ఐగుప్తుకు తిరిగి వెళ్లుదుము, ఎందుకు అక్కడికి వెళ్ళి చావవలెను' అని మాట్లాడారు. యెహోషువ, కాలేబు నమ్మకమైన మాటలను చెప్పారు. కాని వారు వినకుండా, యెహోషువను, కాలేబును చంపివేయుటకు తీర్మానించారు. దేవుని ఆగ్రహమునకు గురయ్యారు ప్రభువు వాగ్దానము చేసిన దేశమునకు వారు ప్రవేశించలేకపోయారు.(చదువుము: సంఖ్యా. 13,14 అధ్యాయములు).

**ప్రియమైన యవ్వనస్థులారా! 10 వేగులు ధృఢత్వములేనివారుగా, నమ్మకము కోల్పోయినందువలన వాగ్దానము చేసిన దేశమును స్వతంత్రించుకొనలేకపోయారు. మీరు కూడ వీరి వలె ధృఢత్వములేనివారుగా ఉన్నారా? మీ నమ్మకమును ప్రభువువైపుకు త్రిప్పునప్పుడు ధృఢమైన మనస్సును పొందుకొనెదరా!**



## బారాకు

మహిళా ప్రవక్తయైన దెబోరా, బారాకునొద్ద, నీవు 10,000 మందిని పిలుచుకొని కీషోను ఏటియొద్దకు వెళ్ళుము, అక్కడ యాబీను సైన్యమునకు ఎదురుగా నీవు యుద్ధము చేయవలెను, యాబీను సైన్యాధిపతియైన సీసేరాను అక్కడ ఓడించెదవు అని ప్రభువు చెప్పమన్నాడు ఆయన తెలియజేసింది. ఆ విషయమును విన్నప్పుడు బారాకు, ఒంటరిగా వెళ్ళుటకు బయపడి, "నీవు నాతో వస్తేనే నేను వెళ్తాను" అని చెప్పారు. అందుకు దెబోరా, నేను వస్తున్నాను, కాని నీవు వెళ్లే ప్రయాణములో కలిగే ఘనత నీకు కలుగదు. ప్రభువు సీసేరాను ఒక స్త్రీ చేతికి అప్పగించునని చెప్పెను. బారాకును అతనితో ఉన్న 10,000 మంది సీసేరాయొక్క పెద్ద సైన్యముతో యుద్ధము చేయుటకు కొండనుండి దిగివెళ్లెను. అప్పుడు సీసేరా ఏటియొద్ద వరద పారునట్లు సీసేరా యుద్ధ రథములు బురదలో చిక్కుకొనెను. కాని సీసెరా తనయొక్క రథమునుండి దిగి పరుగెత్తెను. బారాకును అతనియొక్క వీరులు సీసేరాయొక్క సైన్యమును ఓడించారు. కాని సీసేరాను యాయేలు అనే మహిళా ద్వారా చంపబడ్డాడు (చదువుము: న్యాయాధిపతులు. 4వ అధ్యాయము).



**ప్రియమైన యవ్వనస్థులారా! బారాకు దేవుడు చెప్పిన మాటకు లోబడకుండా, ధృఢత్వములేకుండా, వాగ్దానముచేసిన ప్రభువును నమ్మకుండా దెబోరా మీద నమ్మకమును ఉంచుకున్నాడు, ప్రభువు సీసేరాను ఆమె చేతిలో అప్పగించెను.**

# దేవునికి యిష్టానుసారుడైన మనుష్యుడు

## దావీదుయొక్క అభిషేక తైలపు కొమ్ము!





నాకు ప్రియమైన వారలారా! ప్రభువైన యేసు క్రీస్తు పేరున మీకు నా ప్రియమైన శుభములు. గడచిన నెల రాజైన దావీదు ప్రారంభకాల జీవితమును గురించి ధ్యానించాము. ఈ నెల అందుకు తరువాయి భాగంగా దావీదుకు ప్రభువు అనుగ్రహించిన అభిషేకము గురించి ధ్యానించుదాం.

'మాసాక్' అనే హెబ్రియ మాటకు 'నూనే రుద్దుట' లేదా 'నూనే రాయుట' అని అర్థం. బెత్లెహేముకు ప్రవక్త సమూయేలు, ప్రభువు ద్వారా పంపబడిన ఉద్దేశమే, దావీదును రాజుగా అభిషేకించుటే. కాని అటువంటి బలివిందును గురించి, అరణ్యములో గొఱ్ఱెలను మేపుచున్న దావీదుకు తెలియపరచలేదు. ఆ బలివిందుకు దావీదు ఆహ్వానించబడనులేదు. ఆ స్థాయికి కనిష్టుడైనటువంటి దావీదు, కన్నవారిచేత, తోడబుట్టినవారిచేత తక్కువగా ఎంచబడి, త్రోసివేయబడిన స్థితిలో ఉన్నారు అని చూశాము.

బెత్లెహేము ఆలయములో బలివిందు ప్రారంభమయ్యింది. కాని విందుకు ముందు అకస్మాత్తుగా సమూయేలు ప్రవక్త, దావీదు తండ్రియైన యెష్షయిని పిలిచి, నీ పిల్లలను వరుసగా పంపు అన్నారు. యెష్షయి తన పెద్ద కుమారుడైన ఏలీయాబును మొదలుకొని ఒత్సేము వరకు తనయొక్క 7 అందమైన మగపిల్లలను వరుసగా పంపెను. ఇతడేమో.... ఇతడేమో అని ప్రవక్త సమూయేలు, బాహ్యమైన రూపమును చూసి ఏమారిపోయాడు. కాని ప్రభువు, """మనుషులు చూసే వాటిని నేను చూడను; నీవు ముఖమును చూచుచున్నావు; నేను హృదయమును చూచుచున్నాను. వీరు ఏడు మందిని నేను తృణీకరించాను," అని చెప్పారు. ఏమిటి ఇది సమూయేలుకు వచ్చిన సమస్య అని అతను కూడా అయోమయంలో పడ్డాడు.

తరువాత యెష్షయిని చూసి, 'ఏమయ్యా నీకు పిల్లలు ఇంతమందేనా?' అని అడిగినప్పుడు, అప్పుడే, తమద్వారా మరువబడిన, తృణీకరించబడిన, తక్కువగా ఎంచబడి గొఱ్ఱెలను మేపుచున్న కనిష్టకుమారుడు దావీదు జ్ఞాపకము నాన్నగారికి వస్తుంది. ఇంకా అందరికి కనిష్టుడు ఒకడున్నాడు; అతను గొఱ్ఱెలను మేపుచున్నాడు అన్నాడు; అప్పుడు కూడా, 'ఇదిగో మనిషిని పంపి అతనిని పిలిపించుచున్నాను,' అని చెప్పుటకు మనసు లేదు. బదులుగా 'వాడు గొఱ్ఱెలను మేపువాడు, ఈ అభిషేకము, విందుకు అతడు సరిగ్గా రాడు;' అనే వలే దావీదును తక్కువగా సమూయేలుకు పరిచయం చేశాడు.

నేను చిన్నవానిగా ఉన్నప్పుడు, మా ఇంటికి దగ్గరలో నివాసమున్న కుటుంబములో. అందులో 3వ కుమారుడిని చూసి, అతని బంధువులలో ఒకరు, నీవు బాగా వంటవండుతావు. నీవు వండుటకు మాత్రమే పనికి వస్తావు: అని చెప్పేవాడు. కాలక్రమేనా అతడు పాఠశాలకు పంపబడకుండా ఇంటిలో వంటపనికే ఉంచేసారు. మీ ఇంట్లో కూడ, మీ కన్నవారు, ఈ అబ్బాయి దీనికంతా సరిగ్గా పనికి రాడు. దీనికంతా ఇతడు తగినవాడుకాడు, పనికిమాలినవాడు, ఇంటికి దండగా, భూమికి భారముగా ఉన్నారు అని బంధువులకు ముందర మిమ్మల్ని తక్కువచేసి, గాయపరచియున్నారా? కలతచెందకుడి! దావీదుకూడా దీనికి మినహాయింపుకాదు.

కానీ సమూయేలు ప్రవక్త, యెష్షయిని చూసి: 'వెంటనే మనిషిని పంపి వానిని పిలుచుకొని రండి, అతడు ఇక్కడికి వచ్చువరకు నేను భోజనముచేయను,' అని పట్టుదలతో చెప్పారు. ఇంకా వేరే దారిలేకుండా అరణ్యమునకు మనిషిని పంపి, ఈ వేడుకయొక్క కథానాయకుడు దావీదును ఆహ్వానించి రప్పింపబడ్డాడు.

'ఇతడే, నీవు లేచి అభిషేకము చెయి అని' ప్రభువు సమూయేలువద్ద చెప్పారు. వెంటనే అతను లేచి తైలపు కొమ్మును తీసి, ఏ సహోదరులు తక్కువగా ఎంచి, దావీదును తృణీకరించారో వారి మధ్యలో, "నా సేవకుడైన దావీదును నేను కనుగొనియున్నాను నా పరిశుద్ధతైలముతో అతని నభిషేకించియున్నాను." (కీర్తనలు 89:20) అన్నటువంటి ప్రభువుయొక్క మాటను బట్టే దావీదును అభిషేకము చేశారు. కాబట్టే, "నా శత్రువులయెదుట నీవు నాకు భోజనము సిద్ధ పరచుదువునూనెతో నా తల అంటియున్నావు," అని పాడి, దావీదు దేవునిని మహిమపరచాడు, నూనెతో అభిషేకము పొందుకొని అదే సమయమందు, ప్రభువుయొక్క ఆత్మీయదేవుడు దావీదు మీద దిగివచ్చారు (సమూ.16:13).

గొఱ్ఱెలు మేపువాడు అని కుటుంబస్థులద్వారా తక్కువగా ఎంచబడి, ప్రవక్త సమూయేలుకు ముందు పరిచయము చేయబడిన దావీదు, ఈ అభిషేకమును పొందుకొనిన తరువాత, స్వరమండలము వాయించుటలో గొప్పవాడుగా, పరాక్రమవంతుడిగా, యుద్ధవీరుడిగా, కార్య సాధకుడిగా, దేవునితో కూడ ఉండువాడుగా (సమూయేలు 16:18) తెలుసుకొనబడి, రాజైన సౌలుకు పరిచయము చేయబడ్డాడు. గొఱ్ఱెలమంద నుండి దావీదు, రాజైన సౌలుకు కోటలోనికి ఆహ్వానించబడినవాడుగా. దావీదు తన స్వరమండలము ఎత్తి వాయించినప్పుడు, రాజైన సౌలులో ఉండిన దురాత్మ అతనిని వదిలిపోయింది (1 సమూయేలు 16:23).

ఈ అభిషేకమును పొందుకొనిన తరువాత, ఇశ్రాయేలుకు స్వప్నసింహముగానుండిన, బయపెట్టుచున్న, సుమారు 10 అడుగుల పొడవుగల గోల్యాతు అనే రాక్షసుడిని చాలా సాధారణముగా గులక రాయితో కొట్టి చంపి, ఇశ్రాయేలుకు ఒక గొప్ప విజయమును తెచ్చిఇచ్చారు, 20 సంవత్సరాలు మాత్రమే నిండిన దావీదు. అన్నింటికి పైగా తనయొక్క 30వ సంవత్సరములో ఇశ్రాయేలుయొక్క రాజుగా హెచ్చింపబడినాడు. కారణం అతనిలొ ఉండిన అభిషేకము, అతనిలో నివసించిన ప్రభువైన



ఆత్మీయదేవుడు. "...... నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను. అది యెహోవావలన కలిగినది....." (కీర్తనలు 118:22,23) అని తనయొక్క అనుభవము దావీదు పాడుచున్నాడు.

ప్రియమైన తమ్ముడు, చెల్లెలా! ఈ లోకముద్వారాను బంధువులద్వారాను త్రోయబడిన స్థితిలో ఉన్నారా? ఈ అభిషేకమును పొందుకొనుటకు ఈ రోజే మిమ్ములను అప్పగించుకొనండి. ప్రభువుయొక్క ఆత్మీయదేవుడు మీలో నివసించి, మిమ్ములను నడిపించుటకు సిద్ధముగానున్నారు.

పరిశుద్ధాత్ముడియొక్క అభిషేక తైలము మీలో ఊరినప్పుడు, పాపమును గురించి నీతిని గురించి ఖండించి గ్రహింపజేసె పరిశుద్ధ ఆత్మదేవుడు మీతో ఉండుటవలన, పాపమును ఎదుర్కొనెదరు. ఏ ఒక్క పాపమును నిన్ను సోకదు. సత్య ఆత్మదేవుడు మీలో వచ్చునప్పుడు, అన్ని సత్యములోను మిమ్మును నడిపించుటను గ్రహిస్తారు.

**ఈ ఆత్మదేవుడు బోధించువాడుగాను, శక్తిమంతుడుగాను గుర్తుచేయువాడుగాను మీతోకూడ ఉండును.**

**ఈ పరిశుద్ధ ఆత్మదేవుడు మీలో వచ్చునప్పుడు, మీరు నూతన బలమును పొందుకొనెదరు, బలహీనతలు మారును.**

**ఈ పరిశుద్ధాత్ముని నింపుదల లోకమంతట మిమ్ములను సాక్షిగా నిలుపును. ఏ ఒక్క మనిషి ఎదిరించి నిలబడలేడు (NO man can stand against you).**

**మీ జీవితములోఇంతవరకు లేని ఆశీర్వాదమును పొందుకొనెదరు.**

**ఈ రోజే ఈ పరిశుద్ధాత్ముడు అనే సహచరుని పొందుకొనుటకు అప్పగించుకొనండి.**



# ప్రార్థించే

## సెప్టెంబరు 2023

1 ఇండియాలో ప్రతిసంవత్సరము 4 లక్షల ఆడ శిశువులు, ప్రసవమునకు ముందుగానే స్కానింగ్ పరీక్షలద్వారా తెలుసుకొనబడి అబార్షన్ చేయబడుట ఆపబడవలెను అందుకొరకు ప్రార్థించండి.

2 వరకట్నము ఇవ్వవలెనన్న బయముతో ఆడ శిశువులు నశించబడుతున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలియజేసింది. ఈ పరిస్థితి సంపూర్ణముగా మార్చబడుటకు ప్రార్థించండి.

3 2017వ సంవత్సరమునుండి 2022వ సంవత్సరమువరకు 35,493 అమ్మాయిలు వరకట్నముకొరకు చంపబడియున్నారు. వరకట్నము అనబడే మోసమైన దురాత్మ మన దేశమునుండి నశించునట్లు ప్రార్థించండి.

4 ఒక గంటకు ఒక అమ్మాయి వరకట్న వేదింపువల్ల బలిఅవుట నశించునట్లు ప్రార్థించండి.

5 ప్రతి 4 సెకనుకు ఒక అమ్మాయి వరకట్న వేదింపుకు గురవుట ఆపబడి, స్త్రీలు కాపాడబడునట్లు ప్రార్థించండి.

6 వరకట్నము తీసుకొనుట పాపము అన్నటువంటి అవగాహన వరుడి కుటుంబస్థులకు కలుగునట్లు ప్రార్థించండి.

7 వరకట్నము కారణముగా చూపి వివాహము జరుగనివారు అనేకులు విరక్తితో ఆత్మహత్య చేసుకొనుచున్న సంఘటనలు ఎక్కువగుచున్నది. ఈ పరిస్థితి మారుటకు ప్రార్థించండి.

8 ప్రపంచస్థాయిలో గడచిన 2022వ సంవత్సరము, 250 కోట్లమంది ప్రజలు వారికి అవసరమైన ఆహారము దొరకకుండా మరణించియున్నారు. ఆకలితో ఉండే ప్రజలకు ఆహారము దొరుకునట్లు ప్రార్థించండి.

9 పౌష్టికాహారము అందుబాటులో లేకుండా 14.8 కోట్లమంది పిల్లల ఎదుగుదలలో లోపములు ఏర్పడియున్నవి. పిల్లలకు మంచి పౌష్టికాహారము దొరుకునట్లు ప్రార్థించండి.

10 ప్రపంచమంతట ఒకపూట ఆహారము లేకుండా కష్టపడే ప్రజలకు, అవసరమైన పౌష్టికాహారము దొరికి ఆకలి తీరునట్లు ప్రార్థించండి.

11 ప్రతిసంవత్సరము ఉత్పత్తి చేయబడే ఆహారములో మూడింటిలో ఒక వంతు (130 కోట్ల టన్నులు) ఆహారము వ్యర్థమవుట ఆపబడుటకు ప్రార్థించండి.

12 తొమ్మిది మందిలో ఒకరికి ఆకలి, దప్పులతో కృశించిపోవుటతో, మరణమునకు చేరే స్థితి మారుటకు ప్రార్థించండి.

13 ఇండియాలో అంతర్జాలము ఉపయోగించే 67 కోట్లమంది మీద దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.

14 ఇందులో 60% విద్యార్థులు అంతర్జాలమును ఉపయోగిస్తున్నారు. విద్యార్థులయొక్క చదువు మరియు భవిష్యత్తు బాధించబడకుండునట్లు దేవుడు వారిని కాపాడునట్లు ప్రార్థించండి.

15 అయిదు సంవత్సరాలు మొదలుకొని 18 వయసు వరకు గల బాలలు, బాలికలు చాలా గంటలసేపు సెల్ఫోన్లో సమయమును వృథాచేయుచున్నారు. సెల్ఫోన్కు బానిసగా మారియున్నారు చిన్నారులు రక్షించబడునట్లు ప్రార్థించండి.

16 సెల్ఫోన్ బానిసత్వమువలన మానసిక స్థితి బాధింపబడియున్నబాల, బాలికలు దీనిలోనుండి విడిపింపబడునట్లు, దీనికొరకు సలహా కేంద్రాలను ఏర్పరచబడవలెనని ప్రార్థించండి.

# హస్తముతో



17 దేశమంతట గల ప్రభుత్వ ఆసుపత్రలలో మంచి పరిశుభ్రమైన వాతావరణము ఏర్పడునట్లు ప్రార్థించండి.

18 ప్రభుత్వ ఆసుపత్రలలో నూతన పరికరాలు ప్రభుత్వము ఏర్పాటుచేయునట్లు, ప్రణాళికలు సిద్ధపరచునట్లు ప్రార్థించండి.

19 ఆసుపత్రలలో పనిచేయువారు సేవాధృక్పథముతో పనిచేయునట్లు, నిర్లక్ష్యములు మారి నిజాయితితో పనిచేయునట్లు ప్రార్థించండి.

20 ప్రభుత్వ ఆసుపత్రలలో డబ్బులకొరకు చేయబడే పిల్లల తరలించుట, దొంగతనములు, హింసాత్మకతవంటి దుర్నీతి వంటి క్రియలు పూర్తిగా మారునట్లు ప్రార్థించండి.

21 వైద్యములో బాగా శిక్షణ పొందుకొనిన వైద్యులు, ప్రభుత్వ వైద్యశాలలో సేవధృక్పథముతో పని చేయుటకు ముందుకు రావలెనని ప్రార్థించండి.

22 వరుస వర్షకారణములచేత ఉత్తర భారత రాష్ట్రములు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి ద్వారా ఇంకా ఎటువంటి మరణములు జరగకుండునట్లు దేవుని భద్రత కలుగునట్లు ప్రార్థించండి.

23 మన దేశము మొత్తము మంచి ఋతువులు ఏర్పడునట్లు ప్రభువు ఏర్పరచునట్లు, ఆశీర్వాదకరమైన వర్షము కురియునట్లు ప్రార్థించండి.

24 ఇండియాలో ఎక్కువగుచున్న అత్యవసర వస్తువులు ధరపెంపు కట్టడిచేయబడునట్లు ప్రార్థించండి.

25 ధరల పెరుగుదలవల్ల దెబ్బతిన్న పేద, బడుగు ప్రజల జీవనోపాదికొరకు ప్రార్థించండి.

26 మణిపూర్ రాష్ట్రముయొక్క సమాధానముకొరకు, అక్కడ జరిగే అల్లర్లు ఆపబడునట్లు ప్రార్థించండి.


27 అల్లర్లవల్ల పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్లిన, 12 వేలకు పైబడినవారు కాపాడబడునట్లు ప్రార్థించండి.

28 గృహాలను, బంధువులను కోల్పోయి బాధపడే ప్రజలయొక్క ఓదార్పుకొరకు ప్రార్థించండి.

29 2024వ సంవత్సరము జరుగబోవు పార్లమెంటు ఎన్నికలో దేవుని పాలన కలుగునట్లు, ప్రభువుకు ఇష్టమైనవారు ఎన్నుకొనబడునట్లు ప్రార్థించండి.

30 ఎన్నికల కొరకు సిద్ధపడే పార్టీలు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాలుపంచుకొనకుండునట్లు ప్రార్థించండి.

ప్రతిరోజు ఒక నిమిషము తీసుకొని ఆ తేదిలో
ఇవ్వబడిన ప్రార్థనవిన్నపముకొరకు
పూర్ణమనస్సుతో
ప్రభువును ప్రార్థించండి!





# Coffee with the పాత్రికేయుడు

## శతాధిపతి

పరిశుద్ధ గ్రంథములో పేరును సూచించకుండా తమ క్రియలద్వారా తెలియజేయబడినవారు, గుణముచేత తెలియచేయబడినవారు, భర్త పేరు ద్వారా తెలియజేయబడినవారు, పుట్టి/పెరిగిన/ పరిపాలన చేసిన ప్రాంతమును పేరునుబట్టి తెలియజేయబడినవారు, ఇలా కొంతమంది వ్యక్తులతో చర్చను కల్పనా కథనమును గడచిన నెలలో చూశాము. ఈ భాగములోను తనయొక్క పదవి పేరుతో తెలియజేయబడిన 'శతాధిపతి', అదే పాతకాలపు రోమ్ నగరములో వందమంది సైనికులకు నాయకుడుగా పనిచేసినవానిని గురించి చూద్దాము. చాలా శతాధిపతులనుగురించి పరిశుద్ధగ్రంథములో పొందుపరచబడియుండినను మత్తయి 8:5-13 మరియు లూకా 7:1-10 వంటి భాగములో పొందుపరచబడిన శతాధిపతియొద్ద చర్చకు సంబందించిన కల్పనా భాగమును క్రింద చూద్దాము.

**పాత్రికేయుడు:** అధిపతిగారు, వందనము!

**శతాధిపతి:** వందనము!

**పాత్రికేయుడు:** మా యవ్వనస్థులు, మిమ్ములను గురించి తెలుసుకొనునట్లు కొన్ని విషయాలను చెప్పండి.

**శతాధిపతి:** నేను వందమంది సేవకులకు నాయకుడుగా, చట్టమునకు సంబందించిన కార్యకలాపాలను నిర్వర్తించేవాడుగా, రోమ్ ప్రభుత్వమునకు ఉత్తరవాదముగలవాడిగా రోమ్ అధికారిగా పనిచేసాను. రోమీయుల యొక్క ప్రధాన పట్టణమైన కపెర్నహూములో నివసించాను. ఇక్కడ రోమీయులు, గ్రీకులు, యూదులు వంటి చాలా రకాలైనటువంటి ప్రజలు నివసించుచుండేవారు. నేను యూదులను ప్రేమించి వారికొరకు ఒక ప్రార్థనమందిరాన్ని నిర్మించి, నా ప్రజల మధ్యలో పేరు, ప్రఖ్యాతులతో జీవించుచుండేవాడిని.

**పాత్రికేయుడు:** యేసు, మీ ఇంటికి సమీపముగానున్నప్పుడు, "ప్రభువే నిన్ను కలతచెందవందు. నీవు నా ఇంట్లో ప్రవేసించుటకు నేను అర్హుడినికాను" అని ఎందుకు అన్నారు? సర్వలోకమునకు అధిపతియైన దైవకుమారుడు మీ ఇంటికి వస్తే మీకే కదా గొప్ప?

**శతాధిపతి:** లేదు… లేదు. యేసు మహా పరిశుద్ధుడు! మహా ఉన్నతమైనవాడు! అతడు సాధారణ మనిషి కాడు, దైవకుమారుడు, రాజులకురాజు! ఆయనను నా ఇంట్లోనికి ఆహ్వానించుటకు నాక అర్హతలేదు. మాత్రమే



కాదు విస్తారమైన ప్రజలు యేసును ఎల్లప్పుడు చుట్టుకొని అద్భుతములకొరకు వేచియుండినప్పుడు నేను ఆయనను ఎదుర్కొని అలసట కల్పించకూడదు అని తలంచి అలా మాట్లాడాను.

**పాత్రికేయుడు:** అధిపతిగారు, “నేను ఒకడిని వెళ్ళమంటే వెళ్లును మరొకడిని రమ్మంటే వచ్చును, నా పనివానిని దీనిని చేయమంటే చేయును” అని మీ అధికారమును గురించి మీరు ఎందుకు అన్నారు?

**శతాధిపతి:** కేవలం వందమందికి అధిపతియైన నా మాటకే ఇంత విలువ అంటే సర్వసృష్టిని తన మాట ద్వారా సృష్టించి, సర్వమును పాలించే రాజైనటువంటి ఆయన యొక్క మాటకు ఎంత శక్తి ఉంటుంది అని తలంచి మీరు మాట మాత్రము చెప్పండి చాలును, అప్పుడు నా పనివాడు స్వస్థపరచబడును అని చెప్పాడు.

**పాత్రికేయుడు:** అటువంటి విశ్వాసము మీలో ఎలా వచ్చింది?

**శతాధిపతి:** విశ్వాసమనునది నమ్మబడేవారియొక్క నిశ్చయత. కాబట్టి యేసువద్ద నేను బ్రతిమాలితే, దూరమునకు సమీపమునకు దేవుడు, నా మొఱను ఆలకించాడు. మనుషుడు మొహమును చూస్తాడు, ప్రభువు హృదయమును చూస్తారు కదా? నాకు యేసయ్య మీద గల విశ్వాసపు లోతు, కదల్చబడలేని విశ్వాసమును చూసి మరణ పడుకలో ఉన్న నా సేవకుడిని స్వస్థపరచాడు. మాత్రమేకాదు ‘ఇశ్రాయేలీయులలో ఇటువంటి విశ్వాసమును నేను చూడలేదు’ అని ఆయనకు వెనుక వెళ్లె విస్తారమైన ప్రజలయొద్ద ఆయన నా గురించి చెప్పుట వినినప్పుడు నా మనస్సు సంతోషించింది.

**పాత్రికేయుడు:** అధిపతిగారు, మీరు మా యవ్వనస్థులకు ఏమి చెప్పుటకు ఇష్టపడుచున్నారు?

**శతాధిపతి:** మొదటగా, ‘యేసును విశ్వసించండి’ ఎందుకనగా ఆయనను విశ్వసించువాడు మరణించినను జీవించును. రెండవదిగా, ‘యేసుని మాటకు’ విలువనివ్వండి. ఎందుకనగ మనుష్యుడు దేవుని యొక్క నోటినుండి వచ్చు ఒక్కొక్క మాటద్వార బ్రతుకును అని వ్రాయబడియున్నది. కాబట్టి గ్రంథమును చదువుటకు, ధ్యానించుటకు ఎక్కువ సమయము ఖర్చుచేయండి. మూడవదిగా, ‘మీరు ప్రతిఒక్కరు ఆలయమును నిర్మించండి’



అని చెప్పుట అసాధ్యం. కాని ప్రతిమనిషియొక్క హృదయము దేవుడు నివసించే ఆలయము. కాబట్టి మిమ్మును చుట్టియున్న స్నేహితులు, పొరుగు ఇంటివారు, బంధువులు వంటివారందరు యేసును ఎరుగులాగున, యేసు నివసించే ఆలయముగా వారివారి హృదయమును పరిశుద్ధముగా కాచుకొనవలెను సువార్తను ప్రకటించండి. ప్రభువు మీ జీవితములో చేసిన అద్భుతములను చెప్పి వారికొరకు ప్రార్థించండి. ప్రతి మనిషి తన హృదయమైనటువంటి ఆలయమును కట్టుటకు, పరిశుద్ధముగా కాచుకొనునట్లు మీ వల్ల అయినదానిని చేయునప్పుడు యేసు సంతోషపడును, మీ నిమిత్తము మహిమపడును. చివరిగా అధికారములో మీకు లోబడినవారిని, మీ ఇంట్లో పనిచేసే పనివారిని ప్రేమించి, వారుకూడ యేసు అనే అద్భుత దేవునియొక్క మహత్యములను ఎరుగునట్లు చేసి వారియొక్క మంచికొరకు, సుఖమైన జీవితముకొరకు యేసుయొద్ద బ్రతిమాలుకొనుటకు మరవకండి. ధన్యవాదములు.

**పాత్రికేయుడు:** ధన్యవాదాలు అధిపతిగారు?

**ప్రియమైన యవ్వనస్థులారా, ఈ శతాధిపతియొద్ద చూసిన పర్వతమువంటి విశ్వాసము మీలో ఉంటే మీరు కూడ మీ జీవితములో అద్భుతములను చూడనవుతుంది. ఇంకా వచ్చేనెల మరొకరితో చర్చను మీకు సమర్పిస్తాము. అంతవరకు దేవుని కృప మీ అందరితోకూడ ఉండునుగాక!**